01ATP08F_01ATP08F.qxd 08-07-2025 PM 11:34 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 09 జూలై 2025 పేజీలు : 04

ఈ నెల 10న కొత్త చెరువులో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, జులై 8 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జులై 10న ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా విచ్చేస్తున్న సందర్భంగా ఈ పర్యటనను విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , జిల్లా ఎస్పీ రత్న , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారితో కలిసి కొత్తచెరువు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కొత్తచెరువు ప్రభుత్వ బాలురు ,ప్రభుత్వ బాలికల పాఠశాల , జూనియర్ కళాశాల , డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జులై 10న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేసే విధంగా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు. ఇందుకు నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా కొత్తచెరువు ప్రాంతానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారికి ఘనంగా స్వాగతం పలకాలనీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు . మన నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నీరాజనాలు పలుకుదామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ బాబు ను కలవాలని ఎంతోమంది కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారని , అయితే ప్రభుత్వపరంగా ఇది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే కార్యక్రమని అందుకు నియోజకవర్గంలోని టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పార్టీ అధినేత చంద్రబాబును మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా కలిసేందుకు మరోసారి ఆహ్వానిస్తామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు.

ఏడాది కాలంలోనే రూ.118 కోట్లతో నగరంలో అభివృద్ధి చేశాం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జులై 8 ప్రభాతవార్త

తొలి ఏడాదిలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 27వ డివిజన్ పరిధిలో అశోక్‌నగర్‌లో ఆయన మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక బ్రాండ్ అని ఆయనపై నమ్మకంతోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. అనంతపురం జిల్లాలో గతంలో కియా పరిశ్రమ రావడం వల్ల దాని అనుబంధంగా పెద్దఎత్తున ఆటోమొబైల్ పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, ఇతర రంగాల్లో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. ఒక అనంతపురం జిల్లాకే పదివేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు గతంలో 1800 క్యూసెక్కులు ఉండగా 3500 క్యూసెక్కులకు పెంచుతున్నారని జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించారని దగ్గుపాటి అన్నారు. నగరంలో 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కూడా 90 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్‌ను నగరానికి దూరంగా తరలిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పరిశీలకుడు లక్ష్మినారాయణ, 27వ డివిజన్ ఇన్‌చార్జ్ సరిపూటి శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రాయలసీమకు కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలవే

- వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల సుపరిపాలన - వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో అనంత

కేక్ కటింగ్ నిర్వహిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త

కరువుకు నిలయమైన రాయలసీమకు దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చలవతోనే కృష్ణా జలాలు వచ్చాయని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైసిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల మధ్య నుండి దూరమై దశబ్ద కాలం గడిచినప్పటికీ నేటికీ ఆయన సేవలు, అందించిన పథకాల ద్వారా లబ్ది పొందిన కోట్ల మ ంది ప్రజల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిందన్నారు. పేదలకు ఉచిత ఆరోగ్యాన్ని అందించే ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి లక్షలాది మందికి ప్రాణాలను కాపాడారన్నారు. జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించి సుభిక్షం చేసిన ఘనతను సాధించారన్నారు. తండ్రి స్ఫూర్తితో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లు సుపరిపాలనను అందించారన్నారు. పరిపాలకుడు అంటే ఎలా ఉంటారో తెలియచేసిన నాయకుడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను పార్టీ నేతలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి పార్టీ నేతలు పాల్గొన్నారు.

నాయకుల ఆలోచన విధానం మారాలి : ఎమ్మెల్యే కాలవ

కాదలూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

కరపత్రాలు పంచుతూ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాలవ

డి. హిరేహాళ్ జులై 8 ప్రభాతవార్త

నాయకుల ఆలోచన విధానంలో మార్పు రావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ తెదేపా నాయకులను సుతిమెత్తగా హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం కాదలూరు గ్రామంలో మండల తెదేపా కన్వీనర్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, యువ నాయకుడు కాలవ భరత్, ఎంపీటీసీ, మండల బూత్ కన్వీనర్ గంగాధర్, మరో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, మండల తెదేపా శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఇంటింటి కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అమ్ములు పరిచి లబ్ధిదారులకు అందిస్తున్న తల్లికి వందనం, పింఛన్లు పంపిణీ తదితర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ పాలనపై ఎమ్మెల్యే వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేపథ్యంల మాట్లాడుతూ మండల స్థాయి నాయకులు తమ ఆలోచనలకు పదును పెడుతూ గ్రామాల్లో ప్రభుత్వ లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి తెలియపరచాలని ఆయన హితువు పలికారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 15 సంవత్సరాల కాలం సీఎంగా కొనసాగాలని అప్పుడే రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధిని సాధించడం సాధ్యమవుతుందని గత వైకాపా ప్రభుత్వం వైకాపా అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమును రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టాడని అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడుపుతూ మరోపక్క సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన సూచించారు. సీఎంగా చంద్రబాబు నాయుడు కొనసాగితాయనే ప్రపంచ దేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని ఆ సామర్థం ఆయనకు ఉన్నందువల్లే రాష్ట్రం అన్ని రంగాలందు అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం గోరంత సహాయం చేసి కొండంత ప్రచారం చేస్తుందని ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని మనం నెరవేరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. తెదేపా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ఎనిమిది వేల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేసి రైతులకు అందిస్తోందని ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లినప్పుడే మనం చేసిన కార్యక్రమాలకు ఫలితం ఉంటుందని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత వైకాపాలనలో మాజీ సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగంపై కేంద్రముకు ఇవ్వాల్సిన యుటలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని బ్లాక్ లిస్టులో చేర్చడం జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు పాలన పగ్గాలు చేపట్టిన వెంటనే కేంద్రంతో చర్చించి నిధులు మంజూరు చేయించుకుని వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన శ్రేణులకు తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయినప్పటికీ తల్లికి వందనం పథకం కింద రూ. 10 వేలకోట్లు తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన పార్టీ శ్రేణులకు హితువు పలికారు. ఇంటింటి కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, క్లస్టర్లు, యూనిట్ ఇంఛార్జీలు, బిఎల్ఏ లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ వి.రత్న

ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాల్లో అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా ఎస్పీ వి ర త్న

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో ఈనెల 10న మెగా పేరెంట్స్, తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వి రత్న మంగళవారం ముందస్తు భద్రతపరంగా ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారులతో కలిసి అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజనింగ్ నిర్వహించారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయం కాన్వాయ్ రూట్ ,,ప్రభుత్వ కళాశాల బాలుర, బాలికల, ప్రజా వేదిక , పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్ల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో బందోబస్తు పటిష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగరాదని, కార్యక్రమ నిర్వహణలో లోటుపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సెక్టార్లవారీగా పోలీసు అధికారులు నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి వెళ్లే కాన్వాయ్ రోడ్డు మార్గం, పాల్గొనే కార్యక్రమాలలో నిర్వహించాల్సిన బందోబస్తు విధులు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎస్పీతో పాటు, ఏ ఎస్ ఎల్ అధికారులు డీఎస్పీలు విజయకుమార్, నర్సింగప్ప హేమంత్ కుమార్ ,శివన్నారాయణ స్వామి , శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐలు , వలి,మహేష్, సిఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు .

అతివేగం, నిద్రమత్తు..ప్రాణాలు తీసింది..!

- కారు బోల్తాపడి ముగ్గురు మృతి, ఒకరికి తీవ్రగాయాలు - తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని వెళుతుండగా ఘటన
- బూదగవి గ్రామంవద్ద 42వ నంబర్ జాతీయ రహదారిలో ప్రమాదం

రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు, కారులోంచి చెల్లచెదురుగా పడివున్న మృతదేహాలు

మృతి చెందిన మహారాష్ట్రకు చెందిన సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్‌లు

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

అతివేగం, నిద్రమత్తు వారి ప్రాణాలు తీసింది. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు 30 సంవత్సరాల వయసులోపు గలవారు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారు మహారాష్ట్ర అహ్మద్‌నగర్ జిల్లా శివగావ్‌కు చెందిన వారుకాగా తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని తిరిగి వెళుతున్న సమయంలో ఈ హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లో వెళితే...

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా శివగావ్ గ్రామానికి చెందిన నలుగురు మిత్రులు సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్, సుమిత్ సునీల్ తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని అక్కడి నుండి స్వస్థలానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. వారి కారు మంగళవారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల సమయంలో ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్దకు రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఎగిరిపడింది. దీంతో అందులో ప్రమాణిస్తున్న సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్ కారులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా సుమిత్ సునీల్ తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన చాలా సమయం తరువాత సమాచారం అందగా ఉరవకొండ పోలీసులు ఘటనా స్థలానికి తీవ్రంగా గాయపడిన సుమిత్ సునీల్‌ను 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఉదయం మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారందరూ విద్యావంతులైన ఉన్నత కుటుంబానికి చెందిన వారని వారు వినియోగిస్తున్న ఐ ఫోన్లు, ఇతర వస్తువుల ద్వారా తెలుస్తోంది. కారులో మద్యం బాటిళ్ళు, కల్లును కూడా పోలీసులు గుర్తించారు.

వాహనం ఢీకొని వెళ్లడంతోనే కారు బోల్తా పడిందా..?!

కాగా కారు వేగంగా వెళుతూ బోల్తాపడిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎదురుగా వచ్చిన ఏదైనా వాహనం బలంగా ఢీకొట్టి వెళ్లిపోవడంతోనే కారు ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి రోడ్డుకు చాలా దూరంలో పడి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు కావడం కూడా ఇందుకు బాలాన్ని చేకూరుస్తోంది. సాధారణంగా అదుపుతప్పి బోల్తా పడిన వాహనం ఇంతగా దెబ్బతినడం జరుగదని కచ్చితంగా ఏదైనా వాహనం ఢీకొని వెళ్లింటుందని స్థానికులు చెబుతున్నారు. లేదా కారే ముందు వెళుతున్న ఏదైనా వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగివుండే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. ఏదిఏమైనా పోలీసులు ఈ విషయమై సమగ్ర విచారణ జరుపాల్సి ఉంది.

ప్రజా సమస్యలపై ఇంటింటికి ఎమ్మెల్యే,ఎంపి,మాజీ ఎమ్మెల్సీలు

- 50 లక్షలు ఎంపీ నిధులతో బస్టాండ్ లోసిసి రోడ్డు ఏర్పాటు

ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల దృశ్యం

అమరాపురం జూలై 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రతి ఇంటికి ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారి సమస్యలను కూడా పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. వర్షం వస్తే చాలు బురద మయంగా మారే అమరాపురం బస్టాండ్ ను పరిశీలించారు. ఎంపీ నిధుల కింద 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,ఎంపీ పార్థసారథిలు హామీ ఇచ్చారు. అదేవిధంగా అంబేద్కర్ స్మృతి వనం ప్రహరీ గోడ నిర్మాణమునకు 15 లక్షల రూపాయలు ఎంపీ నిధులను మంజూరు చేస్తున్నట్లు త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించని కారణంగా వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేవలం స్టాఫ్ నర్స్ లుమాత్రమే విధులు నిర్వహిస్తుంటారని అత్యవసర వేళలో తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే దృష్టికి మహిళలు తీసుకెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని త్వరలో పీహెచ్సీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీ మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి అభివృద్ధిని నిర్వీర్యం చేశారన్నారు. ఏడాదిలోపు మడకశిర నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు ఏర్పాటుతోపాటు గార్మెంట్స్ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించినట్లు వారు పేర్కొన్నారు. రైతులకు విద్యుత్ సమస్య లేకుండా చేయాలని లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్లు శివరుద్రప్ప, గణేష్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, సీనియర్ నాయకులు మారుతిప్రసాద్ ,దాదా పీర్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్, సురేష్ కుమార్, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, క్లస్టర్ కో కన్వీనర్లు మంజుతారక్, చన్నప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, వాదిరాజు,బిజెపి సీనియర్ నాయకులు ఎన్ఆర్ హనుమంతరాయప్ప, హనుమంతప్ప, నాయకులు రామిరెడ్డి, నాగోనపల్లి మంజునాథ్ ,శ్రీనివాస్, హలుకూరు నాగరాజు,డీలర్ల సం ఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, రమేష్, పేలుబండ రామన్న, గోవిందప్ప, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, సర్పంచి లోకేష్, నింగేగౌడ,దనుంజయ, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, తమ్ముడే పల్లి హనుమంతు, ఎంపీటీసీలుఓంకార్, నగేష్, జిటి అనిల్ కుమార్, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి,, కెంకెర తమ్మ రాయప్ప ,మాజీ సర్పంచులు ఈరన్న, చంద్రశేఖర్ గౌడ్, రఘు, సర్పంచ్ లోకేష్, ధనుంజయ, ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్ ,మంజు, రఘు తదితరులు పాల్గొన్నారు. ఏఎస్ఐ రామాంజనేయులు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు

అధికారం..అవినీతికి 'సహకార'ం..!

- వేములపాడు సొసైటీలో అంతులేని అక్రమాలు - సిబ్బంది చేతివాటం..రైతుల నెత్తిన తరగని భారం

వేములపాడు సహకార సంఘం

యాడికి(తాడిపత్రి), జులై 8, ప్రభాతవార్త

సహకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులేస్తుంటే క్షేత్రస్థాయిలో అన్నదాతలను అవినీతి జలగలు పీక్కుతింటున్నాయి. సహకార సంఘాల పటిష్ఠతకు వాటిని ఆధునీకరించే చర్యల్లో భాగంగా కంప్యూటీకరణకుచర్యలు చేపడుతున్నా సిబ్బంది చేతివాటాన్ని వీడటం లేదు. అన్నదాతల నెత్తిన రుణభారాన్ని మోపుతూ తమ జేబులు నింపుకుంటున్నారు.

అనంతపురం జిల్లాలో 60 వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా యాడికి మండలంలోని వేములపాడు పీఏసీఎస్ అనేది అవినీతి ఆరోపణల్లో నిత్యం మునిగి తేలుతోందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ వేములపాడు పీఏసీఎస్‌లో 1,832 మంది రైతులు సభ్యత్వాన్ని పొంది స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు పొందారు. రూ. 29 లక్షలకు పైగా మూలధనమున్న ఈ సొసైటీలో రైతుల కంటే సిబ్బందే ఎన్నో రెట్లు ఎక్కువగా సంపాదించారనేది ఎవరూ కాదనలేని సత్యం. రైతులు తీసుకున్న రుణానికి చాలా రెట్లు ఎక్కువగా వసూలు చేసుకొని వాటిని అడ్డదారిలో తమ సొంతానికి వాడుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేరని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నోసార్లు అవినీతి ఆరోపణలు వచ్చినా, సోదాహరణంగా పత్రికల్లో కథనాలు వచ్చినా అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అక

దీపిక వేణు ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జయంతి

- బాబు షూరిటి.. మోసం గ్యారెంటీ క్యుఆర్‌కోడ్ ఆవిష్కరణ

హిందూపురం జూలై 8 ప్రభాతవార్త

నివాళి అర్పిస్తున్న దీపికా వేణు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రైవేట్ బస్టాండ్‌లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6 పథకాలు ఏ ఒక్కటి అమలు చేయని తీరుకు నిరసనగా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రీకాలింగ్ బాబు క్యు ఆర్ కోడ్ పోస్టర్ ను పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దీపిక వేణురెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి ఆవిష్కరించారు. మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు జేబీవుల, బలరామిరెడ్డి, కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దారుణంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని, విస్మరించి కేవలం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని తెలిపారు. హిందూపురంలో కూడా ఇక్కడ స్థానికంగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఎక్కడో ఉంటూ చుట్టపు చూపుగా వస్తున్నారని ఆయనకు కనీసం నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ఈ కూటమి ప్రభుత్వంది అని చేయని పక్షంలో ప్రజల పక్షాన ప్రజల కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, పార్టీ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాలకు చెందిన పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గీత దాటితే వేటు తప్పదు

-పార్లమెంట్ అబ్జర్వర్ వార్నింగ్

మాట్లాడుతున్న పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి

హిందూపురం జులై 8 ప్రభాతవార్త

పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి హిందూపురం ఇన్చార్జిగా దీపికా వేణురెడ్డిని నియమించి నందున వారి ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు జరగాలని పోటీ మీటింగులతో క్రమశిక్షణ చర్యల ఉల్లంగిస్తే సస్పెన్షన్ లు తప్పవని పార్టీ హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక నిష్కరించి దీపిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెద్దాయన వైయస్ జయంతి వేడుకల సాకుతో వేరుగా రెండుచోట్ల మీటింగ్ లు పెట్టారని అన్నారు. హిందూపురంలోని పార్టీలో జరుగుతున్న విషయాలన్నీ అధిష్టానానికి తెలుసు అన్నారు. 2029లో వైసిపి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ఇప్పటినుంచి గ్రౌండ్ వరకు చేస్తున్నామని, పార్టీలో ఇన్చార్జి తో కలిసి పనిచేసేందుకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. అలా రాని వారిని ఉపేక్షించేది లేదు అన్నారు. ఇక్కడి నాయకుల్లో ఈగో వల్ల గ్రూపులు ఏర్పడ్డాయని తెలుస్తోందన్నారు. ఎవరి బెదిరింపులకు పార్టీ భయపడదని టైం వచ్చినప్పుడు వారిపై చర్య ఉంటుందన్నారు. ముందుగా వారికి తాను వార్నింగ్ చేస్తానని తదుపరి అధిష్టానానికి తెలుపుతామన్నారు.

పండ్ల మొక్కల పెంపకం ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం జూలై 8 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

మండల పరిధిలోని హలు కూరు గ్రామంలో హిమంత రాజు అనే రైతు పొలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు రామారావు, ఏపీ డి శివానంద నాయక్, ఈ ఓ ఆర్ డి సుధాకర్ ఏపీవో శివన్న,జెఈ జగదీష్, టి ఏ హనుమంతరాయ, ఈరన్న, శకూరు పీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, గిరీష్ రంగరెడ్డి, ప్రదీప్ రెడ్డి, మంజు, ముద్రాజు ,నాగరాజు, గౌడ రంగప్ప, రవి, చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్లు శివరుద్రప్ప, గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,సీనియర్ నాయకులు మారుతిప్రసాద్, దాదాపీర్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేవన్ఎం శివకుమార్, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చన్నప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షుడు రఘు బిజెపి సీనియర్ నాయకులు ఎన్ఆర్ హనుమంతరాయప్ప, హనుమంతప్ప, నాయకులు రామిరెడ్డి, నాగోనపల్లి మంజునాథ్ ,శ్రీనివాస్, హలుకూరు నాగరాజు, కో కన్వీనర్ జయరామప్ప, చెరువు ప్రెసిడెంట్ జయరామప్ప, డీలర్ల సం ఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, రమేష్, పేలుబండ రామన్న, గోవిందప్ప, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, తమ్ముడే పల్లి హనుమంతు, ఎంపీటీసీలుఓంకార్, నగేష్, జిటి అనిల్ కుమార్, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, మాజీ సర్పంచులు ఈరన్న, చంద్రశేఖర్ గౌడ్, రఘు ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్ ,మంజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

సమస్యను పరిష్కరించాలని డాక్టర్‌కు విన్నవిస్తున్న ఆశా వర్కర్లు

అగళి, జులై 8 ప్రభాతవార్త

ఆశా వర్కర్ల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని మండలంలోని ఆశా వర్కర్లు డా.శివానందకు వినతాపత్రాన్ని అందజేశారు. ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని కమ్యునిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశాలుగా మాపు చేయాలని ఒప్పంద జీవోలను విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వం చేపట్టాలని లేబర్ కోడ్‌లను రదు దచేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జులై 9న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెల్యేలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొంటారని వారు తెలియజేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని 10 లక్షల ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

పెనుకొండ జూలై 8 ప్రభాతవార్త

పట్టణంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదిన వేడుకలు నువైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో మండల కో కన్వీనర్ కురవాండ్ల పల్లి చెన్నకేశవులు మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారన్నారు ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల పక్షపాతిగా నిలిచి పోయారన్నారు పేదల కోసం ఆయన చేపట్టిన 104, 108 ఆరోగ్యశ్రీ, జల యజ్ఞం ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు చేపట్టి పేదలకు దైవంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు మండల ఎస్సీ సెల్ అధ్య క్షులు మల్లి వైఎస్ఆర్సిపి నాయకులు జయశంకర్‌రెడ్డి,నాగులూరుబాబులు పాల్గొన్నారు

వైఎస్ఆర్ అందరికీ ఆదర్శప్రాయుడు

- నియోజకవర్గ వైకాపా నేత వేణురెడ్డి

వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వేణురెడ్డి

లేపాక్షి, జూలై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేటి యువతకు ఆదర్శప్రాయుడని నియోజకవర్గ వైకాపా నేత వేణురెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు మండల కన్వీనర్ నిసార్‌అహ్మద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్‌తో పాటు మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రైతులకు విశేష సేవలు అందించారన్నారు. పలు ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి పితామహుడుగా వైఎస్ఆర్‌కు గుర్తింపు వచ్చిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మల్లన్న, చలపతి, శ్యాంప్రసాద్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బైరాపురం రవీంద్రారెడ్డి, బషీర్, అంగడి రామంజి, నరస, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు..

సుపరిపాలన కరపత్రాల అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి

మడకశిర టౌన్ జూలై 8 ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి మడకశిర పట్టణంలో సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలకు వివరణ ఇచ్చి హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. పట్టణంలోని 3వ వార్డులో ఉమాదేవి ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు కరపత్రాలు అందించి వివరించారు. ప్రతి మహిళను, కనిపించిన పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఉమాదేవి కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి మాట్లాడుతూ: ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు మీ ముందుకు వచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ రాధమ్మ. కౌన్సిలర్ లు నరసింహా రాజా శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- వైయస్సార్ జయంతి వేడుకల్లో కొండూరు వేణు

హిందూపురం జులై 8 ప్రభాతవార్త

రైతులకు పనిముట్లు అందిస్తున్న కొండూరు వేణు

రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఒక ఛాన్స్ వచ్చేలా కార్యకర్త లందరూ కోరితే.. పార్టీ అధినేత జగన్ కు ఆ భగవంతుడు మనస్సు కలిగిం చాలని వైయస్ఆర్సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కొండూరు వేణు ఆధ్వర్యంలో పట్టణంలోని బైపాస్ రోడ్డు పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఆర్థికంగా దేవుడు మంచి స్థానాన్ని ఇచ్చాడని తాను ఎవరి నెత్తి మీద చెయ్యి పెట్టి సంపాదించనని, ఎందరికో ఎంతో సాయం చేశానని కావున తనకు అవకాశం వస్తే ప్రజలకు సేవ చేస్తూ కార్యకర్తల వెన్నంటే ఉంటానని అన్నారు. మహానేత వైయస్ అడుగుజాడల్లో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ ఏపీలో సంక్షేమ బాట నడిపి పేదల హృదయాల్లో జరగని ముద్ర వేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజలకు అందుబాటులో లేకుండా హిందూపురం అభివృద్ధి అధోగతి అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధ్వానంగా తయారై సీటీ స్కాన్ మొదలగు యంత్రాలు పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కొండూరు వేణుకు అసెంబ్లీ టికెట్ ఇస్తే తప్పక గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమం సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఆ తర్వాత 500 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించారు. అదేవిధంగా 2000 మందికి 20 లీటర్ల నీటి క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యకర్తలకు అందరికీ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి, కొల్లకుంట ఆనంద్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, లేపాక్షి నారాయణస్వామి, ఆర్కే ఖలీల్, సీపీసీ సాధిక్, సిఎన్ పి నాగరాజు, శెట్టిపల్లి జగన్, బసిరెడ్డి, పురుషోత్తమ రెడ్డి, కౌన్సిలర్ జయప్ప, ధనాపురం వెంకట్రామిరెడ్డి, గంగిరెడ్డి, సోమశేఖర రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నీటి క్యాన్‌ల పంపిణీ

ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు

వైఎస్ ఆర్ చిత్రపటం ముందు నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ బగిరి త్రివేణి వైఎస్ఆర్సిపి నాయకులు సంక్షేమ సారథి డాక్టర్ వైయస్సార్

బత్తలపల్లి, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సంక్షేమ సారథి దివంగత మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జిల్లా వైఎస్సార్ సిపీ ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి కొనియాడారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతిని మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేను పథకాలు ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజల హృదయాలను డాక్టర్ వైయస్సార్ గెలుచుకున్నారని, తండ్రి అడుగుజాడల్లోనే పేద ప్రజల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మ్మోహన్ రెడ్డి పాటుపడ్డారన్నారు. మండలంలోని తంబాపురం గ్రామలలోని వైఎస్సార్ విగ్రహానికి సర్పందు సానే జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్మవరం నియోజకవర్గ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ యోగానందాచారీ, మండల ఉపాధ్యక్షులు పెదయ్య, మాజీ సర్పంచు చెడిపోతుల గోపాల్, నాయకులు ఈడిగ కాశప్ప, బోయపాటి సూరీ, చెన్నారెడ్డి, ఈశ్వరయ్య, కుమ్మర పోతలయ్య, రవీంద్రారెడ్డి, గోపాల్రెడ్డి వెంకటరంగారెడ్డి. హరినాథ్రెడ్డి, నాగభూషణ, సూరి, శ్రీనివాసులు, కొంకా ప్రసాద్, మండల నరసింహులు, నరేష్, సురేష్ ప్రతాప్, పోతలయ్య, షేక్షావలి, ఉస్మాన్, బోయ సారథి ఉపేంద్రరెడ్డి, వెంకట రెడ్డి, అశోక్ రెడ్డి. జయచంద్ర, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన ఇంటిస్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు...!

-సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పరిటాలశ్రీరామ్.

పథకాలు అందుతున్నాయా అంటూ వృద్ధురాలిని అడుగుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం,జూలై 8(ప్రభాతవార్త)

ఇళ్లలేని నిరుపేదలకు ఇచ్చిన ఇంటిస్థలాలతో కొం దరు వ్యక్తులు రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం పట్టణంలోని 21.22 వార్డులలో ఆయన పర్యటించారు.ఎల్పీసర్కిల్లోని అన్నక్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్లో ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగితెలుసుకున్నారు. చాలా చోట్ల ప్రజలు ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా పరిటాల శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇళ్లస్థలాలు గురించి ఆయనకు వినతులు వచ్చాయి. స్థానికంగా ఉన్న సచివాలయ సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో బాగస్వామ్యం చేసి ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశగా పరిటాలశ్రీరామ్ చొరవ చూపారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటిస్థలాల్లో చాలా మంది అనర్హులకు దక్కాయని కొందరు పిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో చాలా మంది అనర్హులే ఇళ్లపట్టాలు తీసుకున్నారని, అలాగే పేదలకు ఎక్కడ స్థలం ఇచ్చారో చెప్పకపోవడం వల్ల వారు ఇళ్లు నిర్మించుకోలేకపోయారని పరిటాలశ్రీరామ్ అన్నారు. దీనిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిస్థలంతోపాటు ఇళ్లు. నిర్మించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, పట్టణ ప్రధానకార్యదర్శి పురుషోత్తంగౌడ్, టీడీపీనాయకులు సంధారాఘవ, భీమనేని ప్రసాదానాయుడు, నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, రాళ్లపల్లి షరీప్, మాదవరెడ్డి, వీరే శీన, జింకాపురుషోత్తం, చిన్నూరులోకేశ్, పఠాన్ బాబూఖాన్ పాల్గొన్నారు.

పాలంబడి కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఏ డి ఏ లక్ష్మనాయక్

ధర్మవరం రూరల్ జూలై 8 ప్రభాతవార్త

వ్యవసాయశాఖలో అమలవుతున్న వివిధ పథకాలపై రైతులందరికీ తెలియ పరచాలని ఏడిఏ లక్ష్మ నాయక్ అధికారులకు తెలియజేశారు. మంగళవారం దుర్గా భవాని మండల సమైక్య ఆర్ ఎస్ కె డివిజన్ సిబ్బంది కి మరియు వ్యవసాయ అధికారులకు వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ లక్ష్మానాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రభుత్వం నుంచి అమలవుతున్న ప్రతి పథకాన్ని రైతులందరికీ తెలియపరచి అందరూ రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు విధులు నిర్వర్తించాలని తెలి పారు. అనంతరం తుమ్మల గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వివిధ పంటలలో సాగు మెలకువలు మరియు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వంటలు సాగుచేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ముస్తఫా, శేఖర్ నాయక్, ఓబిరెడ్డి, మురళి, కవిత, మాధురి, గీతావాణి, ఏ ఈ లు ఉపేంద్ర, రియాజ్, అశ్విని, శ్రీనివాసులు స్రవంతి, షరీఫ్ వీరాంజనేయులు, రైతులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మొహరం వేడుకలు

కొత్తచెరువు జులై 8 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని కోడ ప గారి పల్లి గ్రామంలో చివరి రోజు జలిది తో ఘనంగా మొహరం వేడుకలు ముగిసాయి వారం రోజులు పాటు నిర్వహించిన మొహరం వేడుకల్లో చిన్న సరిగిత్తు , సోమవారం రోజు పెద్ద సరిగెత్తి సందర్భంగా భక్తాదులు ఉపవాసాలు ఉండి పాన కాలు స్వామి వార్లకు సమర్పించారు అనంతరం రాత్రంతా యువకులు ఉత్సాహంతో అగ్నిగుండం చుట్టూ యువకులు కేరింతలతో అలావు తొక్కారు చివరిగా మంగళవారం జల ది పురస్కరించుకొని బాబయ్య స్వామి పీరు ఇతర పీ ర్లు అగ్ని గుండ ప్రవేశం చేసాయి స్వామివారికి భక్తాదులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకున్నారు అనంతరం రాత్రి 8 గంటలకు పీ ర్ల జలీది కి వెళ్లడం తో మొహరం వేడుకలు ముగిసాయి.

అగ్ని గుండ ప్రవేశం చేస్తున్న బాబయ్య స్వామి

అధైర్య పడకండి అండగా ఉంటాం..

- నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యేపరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూలై 8 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలోని, చెన్నేకొత్తపల్లి మండలం, పుల్లేటిపల్లి గ్రామానికి, చెందిన, టిడిపి సీనియర్ నాయకులు, పరిగి నారాయణరెడ్డి, గత శుక్రవారం అనారోగ్యంతో మరణించగా మంగళవారం, ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల నాయకులతో కలసి గ్రామానికి వెళ్లి మృతుడు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా, అధైర్య పడకండి అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

దేశానికే ఆదర్శం డాక్టర్ వైయస్సార్

- పేద ప్రజలకు అండగా ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ పని చేస్తుంది.
- ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎమ్ ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్
- ప్రమాద బీమా పోస్టర్లు విడుదల చేసిన నాయకులు.

వైయస్సార్ విగ్రహానికి పూలమాల ఏసి నివాళుల ర్పిస్తున్న దృశ్యం

ప్రమాద బీమా కు సంబంధించిన పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూలై 08 ప్రభాతవార్త

దివంగత మహానేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వాటిని అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్, వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని చంద్రబాబు నగర్ కు పోయే దారిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వారు వైయస్సార్ జయంతి వేడుకలు సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి, అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు రుద్

110వ వ్యవస్థాపక దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాల ఎంతో కృషి చేస్తోందని ప్రిన్సిపల్ పద్మశ్రీ పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల 110వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం కళాశాల డ్రామా హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. 109 సంవత్సరాలు పూర్తి చేసుకుని 110వ ఏడాదిలోకి వెళ్తున్న శుభ సందర్భంగా ఏడాది పాటు ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎందరో విద్యార్థులకు ఉన్నత జీవితాన్ని కళాశాల అందించిందని పేర్కొన్నారు. ఇన్నేళ్ల కాలంలో కాలానికి అనుగుణంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొంటూ అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న ఆధునికతను అనుసరిస్తూ విద్యార్థులను కొత్త మార్గం వైపు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కళాశాలపై ఉందన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సహదేవుడు కళాశాల ప్రారంభం, కళాశాల చరిత్రను వివరించారు. పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ యోగీశ్వర్ నాయుడు మాట్లాడుతూ.. కళాశాలలో చదివినటు వంటి పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి నిధులు అందజేయాలని, కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. అదనపు గదుల నిర్మాణం, డ్రామా హాల్ నవీకరణ చేయాలని మరింత అభివృద్ధి దిశగా సాగాలని సి.పి.డి.సి కార్యదర్శి డాక్టర్ కేశవులు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ జితేంద్ర అభిప్రాయ పడ్డారు. అనంతరం కళాశాల మ్యాగజైన్ ఆవిష్కరించి ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లకు టీ షర్ట్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల 110 వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి
- మై భారత్ ఆధ్వర్యంలో యువతకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్ భారత్ అనంతపురం ఆధ్వర్యంలో మై భారత్ కార్యాలయంలో యువతకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దూరదర్శన్ రిటైర్డ్ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, రూడ్సెట్ శిక్షకురాలు ఉషా రాణి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే.జయ మారుతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఫాతిమా, రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా అతిథులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. తదుపరి ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాబార్డ్ డి.డి.ఏం అనురాధ గారు మరియు వసుంధర గారు పాల్గొని యువతకు ఉన్న అవకాశాలపై జీవితంలో అనుసరించవలసిన విషయాలపై వివరంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ శిక్షణలో పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వంచే జారీ చేసిన ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ కృష్ణా, అంబరీష్, కార్తీక్, ప్రవీణ్, ఆఫీస్ సిబ్బంది సాయి నాథ్, రూబీ మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలను అంజదేస్తున్న దృశ్యం

వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సీనియర్ సిటిజనుల కోసం జాతీయ సంరక్షణ, జాతీయ కార్యాచరణ సంస్థ వారిచే ప్రతిపాదన చేయబడి వృద్ధులను సంరక్షణ చేసే వారి కోసం శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్‌కు చెందిన హెరిటేజ్ ఫౌం డేషన్ రీజినల్ రిసోర్స్ శిక్షణ సెంటర్ సకారంతో అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలలో ఎంపిక చేసిన 8 వృద్ధాశ్రమాల నిర్వాహకులకు, వృద్ధుల సంరక్షణకు మంగళవారం జిల్లా విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో భాగంగా పాల్గొన్న సహాయ సంచాలకులు అర్చన తన సందేశాన్ని వినిపించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను వివరించారు.

శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పంటల భీమా ప్రీమియంకు ఈనెల 15 ఆఖరు తేదీ
- ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో ప్రీమియం చెల్లించడానికి ఆఖరి గడువు ఈ నెల 15 వరకు అని మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోదన పల్లి రైతు సేవా కేంద్రంలో పొలంపిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ లబ్ది పొందడానికి ఏవైనా సందేహాలు ఉంటే రైతులు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని, గ్రీవెన్స్ మాడ్యూల్, ఆర్ఎస్‌కె సిబ్బంది లాగిన్ లో ఉన్నందున అర్హులు వారి అనుమానాలు అర్జీల రూపంలో నమోదు చేసుకోవచ్చన్నారు. రైతులందరూ బ్యాంకుల ద్వారా లేదా కామన్ సర్వీస్ సెంటర్, సర్వీసు 2025కు సంబంధించి వారు సాగు చేసిన, చేయబోతున్న పంటలకు బీమాప్రీమియం చెల్లించాలని ఆయన తెలిపారు. వేరుశనగకు ఎకరాకు 640 (భీమా 32,000), పత్తి ప్రీమియం ఎకరాకు 1140 (బీమా 38000), ప్రధానమంత్రి పసల్ భీమా యోజన కింద కంది ఎకరాకు 80 రూపాయలు (భీమా ఎకరాకు 20వేలు), జొన్న ఎకరాకు 84(బీమా 21,000), మొక్క జొన్న ఎకరాకు 132 (బీమా 33,000), ఆముదం ఎకరాకు 80 (బీమా 20,000), ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన కింద ప్రీమియం చెల్లిం పుకు ఈ నెల 31వ తేది వరకు ఆఖరు తేది. వరి ఎకరాకు 164(బీమా 41000), ప్రీమియం చెల్లించు గడువు ఆగస్టు 15 వరకు ఉందని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న ఏఓ అన్వేష్‌కుమార్

ఘనంగా దివంగత నేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, జూలై 8 ప్రభాతవార్త

దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జన్మదిన వేడుకలు పి.యాలేరు గ్రామంలో గ్రామ సర్పంచ్ పి.ఆ రోగ్యం రెడ్డి,వైసీపీ నాయకుడు యన్నం శరత్చ ంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పి.యాలేరు గ్రామంలో గల డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, అతికిరెడ్డి, అంతోని రెడ్డి,విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలు వేల కట్టలేనివని,పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఆరోగ్యశ్రీ, 108,104, జల యజ్ఞం, ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్క వైఎస్ ఆర్ కార్యకర్త ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి పురస్కారించుకొని వైసీపీ నాయకుడు యన్నం శరత్‌చంద్రారెడ్డి గ్రామంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ జయన్న, దమయాన్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, సుధాకర్‌రె డ్డి,డీలర్ నారాయణ,బోయ ఓబుళపతి, నాగన్న, సర్దానప్ప, గోపాల్,బోయ లక్ష్మి నారాయణ, బోయ శ్రీనివాసులు, గూలి కొండారెడ్డి,ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ నాయకులు

చెదుళ్ళ గ్రామంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు

బుక్కరాయసముద్రం, జూలై 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొత్త చెదుళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచు శ్రీనివాసు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైయస్ రాజశేఖ ర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు.జయంతి సంద ర్భంగ కేక్‌కటిచేశారు. అనంతరం సర్పంచు శ్రీనివాసురెడ్డి మాట్లడు తూ పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల గుండె చప్పుడుఅయి నిరుపేదలకు మెరుగైన వైద్యానికి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారు డాక్టర్ వైయస్ రాజశేఖ్‌రెడ్డి ,ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజురియాంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టిన ఘనుడు,జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు,ఉచిత విద్యుత్ అందించారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ఎంతోమంది అభివృద్ధి చెందారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్‌కటిచేస్తున్న గ్రామ సర్పంచు శ్రీనివాసురెడ్డి

స్పీడ్ పోస్టు ద్వారా 10, ఇంటర్ పాసైన వారికి టిసిలు, సర్టిఫికెట్లు

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

మార్చి-2025లో పాసైన 10, ఇంటర్ అభ్యాసకులందరికీ వారు ఆన్‌లైన్ అడ్మిషన్ సమయంలో నిక్షిప్తం చేసిన ఇంటి అడ్రస్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వులు అనుసరించి, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం అమరావతి ఆదేశాల మేరకు స్పీడ్ పోస్టు ద్వారా పంపబడునని జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు పేర్కొన్నారు.

ఉపాధిహామి ఫథకం ద్వార పండ్ల తోటల పెంపకం
- పండ్ల తోటల పెంపకంలో రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం - ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

పామిడి, జులై 08 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అనుసందానంతో మండలంలో పెద్దఎత్తున పండ్ల తోటల పెంపకాన్ని చేపడుతున్నట్లు ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఆలీ మహమ్మద్‌కు సంబందించిన 2.50 ఎకరాల పొలంలో మంగళవారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఎంపిడిఓ తేజోష్ణ పండ్ల మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం చేపట్టే చిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆధాయం సమకూరుతోందని దీనిని గుర్తించిన ప్రభుత్వం పండ్ల మొక్కల పంపిణీతో పాటు మూడేళ్ళ నిర్వాహణ సాగునీటి సరఫరా మందులు ఎరువులకు అయ్యే మొత్తాన్ని సైతం అందించేందకు చర్యలు చేపట్టిందన్నారు. పండ్ల తోటల పెంపకం అంటే ఆహార ఉత్పత్తి కోసం ప్రత్యేకంగా పండ్ల చెట్లు పెంచే ఒక వ్యవసాయ పద్ధతి అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద 2025-26 సంవత్సరానికి గాను మండలంలో పండ్ల తోటల పెంపకం కోసం 239 ఎకరాల లక్ష్యాన్ని కేటాయించిందని ఈక్రమంలో ప్రస్తుతం ధరఖాస్తు చేసుకున్న రైతులకు 34 ఎకరాల్లో పండ్ల తోటలు మంజూర అయ్యాయని వివరించారు.

ఆసక్తి కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి : పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం నకలు 1-బి చిన్న సన్నకారు రైతులకు తహశీల్దార్ జారీ చేసిన సర్టిఫికెట్, రైతులతో కలిసి వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకు పండ్లచెట్లు నాటు పొలం ఫోటో, రైతుకు సంబందించి రెండు పాస్‌పోర్టు ఫోటోలు, రైతు అను సందానం-1లో చేయు దృవీకరణ పత్రం, జాబ్ కార్డు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, బోరు, బావికి విధ్యుత్ కనెక్షన్ ఉన్నట్లైతే (చీని నిమ్మ రైతులు) విధ్యుత్ బిల్లు ప్రతులు, మట్టినమూన చేయించు కున్నట్టు సాయి ల్ టెస్టింగ్ కార్డు, రైతు ఎంచు కున్న పండ్ల తోటలకు వారి పొలం అనుకూలమైనట్లు మండల వ్యవసాయ వ్యవ సాయ అధికారి సిఫారసు పత్రం, లబ్దిదారు రైతు యొక్క ఆన్‌లైన్ బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు ప్రతులతో ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తేజోష్ణ కోరారు. ఈకార్యక్రమంలో ఏపిఓ ఆధినారాయణమ్మ, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, టిడిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ కుమార్, మాజీ కన్వీనర్ బొమ్మా మోహన్, నాయకులు సుబ్బారెడ్డి, శ్రీరాము లు, తిమ్మప్ప, కుమార్, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, నక్కల రామాం జనేయులు, బిజేపి అధ్యక్షులు అంజినాయక్, కుమారస్వామి, ఉపాధిహామి పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు పొలంలో పండ్ల మొక్కలను నాటుతున్న ఎంపిడిఓ తేజోష్ణ.

ఘనంగా దివంగత నేత డా" రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు
కుయ్...! కుయ్...! అని 108, 104 అంబులెన్సులు తిరుగుతున్నాయి ఫీజు రియంబర్ మెన్స్ తో ఇంజనీర్లను చేశారు.

నార్పల జులై 8, ప్రభాతవార్త దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. నార్పల మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... దురదృష్టవశాత్తు అద్దా ంతరంగా రాజశేఖర్ రెడ్డి గారు మరణించినప్పటికీ నేటికీ మన మనసుల్లో జీవించే ఉన్నారన్నారు. కుయ్... కుయ్.. అని 108, 104 అంబులెన్సులు తిరుగుతున్నాయి అంటే ఆయన పుణ్యమే అని చెప్పుకొచ్చారు. పేద ప్రజల కోసం సృష్టించిన " ఆరోగ్యశ్రీ పథకం " ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం దొరుకుతుందన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్ మెన్స్ పథకం ద్వారా ఫీజులు కట్టి చదివిస్తే ప్రపంచవ్యాప్తంగా తెలుగు వాళ్ళు ఇంజనీర్లుగా అయ్యారన్నారు. ఒక మాట చెబితే కష్టం వచ్చినా నష్టం వచ్చిన ప్రజల కోసం ముందుకు పోయే గుణం రాజశేఖర్ రెడ్డిది అన్నారు. మన అనంతపురం కరువు జిల్లా లో వర్షాలు పడక చెనక్కాయ పంట ఎండిపోతే చెనక్కాయ చెట్లకు చెనక్కాయలు కాయకపోతే డబ్బులు కాపిస్తామన్నా మహోన్నతమైన వ్యక్తి అని తెలియజేశారు. అధికారం ప్రజలు ఇచ్చింది, ఆ అధికారం ద్వారా వచ్చే ప్రతి మంచి మేలు కూడా ప్రజలకు చేర్చాలనే న్యాయమైన, ధర్మమైన సూత్రాన్ని చెప్పింది రాజన్న అని కొనియాడారు. రాజకీయ ప్రత్యర్థులు ఇబ్బందుల్లో ఉన్నా సరే అందర్నీ ప్రేమగా చూసే మహా నాయకుడి పుట్టిన రోజు జరుపుకుంటున్నకు ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో చివరకు ప్రకృతి వనరులను కూడా అక్రమంగా తవ్వుకుని సొమ్ము చేసుకునే దానిలో కూడా పోటీ ఉందన్నారు. రాజశేఖర్‌రెడ్డి పరిపాలన ఆయన చిరునవ్వు మనం ఉన్నంత వరకు గుర్తు కొస్తాయన్నారు. ప్రజా సంక్షేమ పాలనను రాజశేఖర్ రెడ్డి నేర్పిస్తే దాన్ని కొనసాగించాలన్న అంతకంటే ఎక్కువ చేసే ప్రయత్నం చేయాలన్న మన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ రఘునాథ రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్, నార్పల ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు ,సిద్ధరాచర్ల సర్పంచి రామాంజనేయులు, వైసిపి కార్యకర్తలు గోపాల్, మనీలా శివయ్య, దాడి తోట భాష, ప్రభుదాస్, మరియు అభిమానులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

సంక్షేమ పథకాల పితామహుడు వైఎస్ఆర్
- వైసీపీ నేతలు పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి - ఘనంగా వైఎస్ఆర్ జయంతోత్సవ వేడుకలు

పామిడి, జులై 08 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పితామహులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత చుక్కలూరు రామకృష్ణారెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ 76వ జయంతోత్సవవాన్ని పురస్కరించుకుని మంగళవారం వైసీపీ శ్రేణులు పట్టణంలోని ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలతో నివాళులు అర్పిస్తూ కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదరిక నిర్మూలను చర్యలు చేపట్టి రాయలసీమ, ఉత్తరాంధ్రలో కరువును పారద్రోలటానికి జలయజ్ఞం ద్వార అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయంటే అది వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పుణ్యమే అన్నారు. ఉచిత విధ్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ గృహాల నిర్మాణ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. తండ్రి ఆశయాలను పునికిపుచ్చుకున్న జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతితో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని తెలియజేశారు. వైఎస్ ఆర్ స్ఫూర్తితో ఆయన ఆశయాను కొనసాగిస్తూ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటానికి సైనికుల్లా ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ మాజీ కన్వీ నర్ బొల్లు వెంకట్రామిరెడ్డి, నాయకులు పార్వతీశ్వర్‌రెడ్డి, ఎం.హెచ్. అనీల్ కుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఆసీఫ్, సల్లావుద్దీన్, తుల్లా బాయ్, అనుంపల్లి సూరి, మునగల రంగనాయకులు, రామచంద్ర, అబూ సాలెహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ శ్రేణులు.

అపర భగీరథుడు డా.వైఎస్ఆర్
- మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డా వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ మంగళవారం మండలకేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి వైకాపా నేతలకు పంచిపెట్టారు. అనంతరం సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన,మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిది, దివంగత నేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. మహానేత వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం ఆయన కుమారుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపిని స్థాపించి తండ్రి అడుగు జాడల్లో నడుస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, మాజీ డిసి ఎంఎస్.డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ పూల ప్రసాద్, ఎం.వీరాంజి నేయులు, ఎన్‌వి.నారాయణ, ఆలీబాషా, రామకృష్ణారెడ్డి, దాసరి వెంకట రమణ, గురురెడ్డి, శివపురం వెంకటరమణ, నరసింహారెడ్డి, శకుంత లమ్మ, శివమ్మ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్

అనంతపురం, చిత్తూరు మ్యాచ్ డ్రా..
- మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు 9 సిక్సర్లు, 16 ఫోర్లు..- ధరణి కుమార్, మోనిష్ అర్ధ సెంచరీలు..
- మరో మ్యాచ్‌లో నెల్లూరు పై కడప విజయం..

అనంతపురం, జులై 08 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్‌లో అనంతపురం జిల్లా రంజి క్రీడాకారుడు మచ్చా దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన వృధా అయింది మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు చేసిన జట్టుని గెలిపించలేకపోయారు. ఒంటరి పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. చివరిదాకా ఆడిన ఉపయోగం లేకుండా అయిపోయింది. అనంతపురం జిల్లా కు చెందిన మిగిలిన బ్యాట్స్‌మెన్లు ఎవరు రాణించకపోవడంతో అనంత పురం జట్టుపై చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్ ఆధిక్యత సాధించింది. ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి 196 బంతుల్లో 9 సిక్సర్లు, 16 ఫోర్లతో 164 పరుగులు చేశాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. చిత్తూరు జట్టు ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు, అనం తపురం జట్టుకు 1 పాయింట్ దక్కింది. మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 199/4 బ్యాటింగ్‌కు వచ్చిన అనంతపురం 90 ఓవర్లలో 377 పరుగులకు ఆలౌట్ ఆయింది. అనంతపురం బ్యాటర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి నిలకడగా రాణించాడు. 196 బంతుల్లో 9 సిక్సర్లు 16 ఫోర్లతో 164 పరుగులు, గిరినాథ్ రెడ్డి 37 పరుగులు, వినయ్ కుమార్ 20 పరుగు లు తీశారు. కడప బౌలర్లు శ్రీకాంత్ 5, ఆశిష్ రెడ్డి 2 వికెట్లు తీసుకు న్నారు. అనంతరం చిత్తూరు రెండో ఇన్నింగ్స్‌ను. ప్రారంభించిన చిత్తూరు 192/2 పరుగ

రాయలసీమలో సామాజిక న్యాయం జరగాలి..!

- అమరావతిలో జరిగే ఉద్యోగ నియామకాల్లో ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలి - నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారికి అప్పగించడం అన్యాయం - రాయలసీమ ప్రజావేదక చర్చా వేదికలో వక్తలు..!!

అనంతపురం, జూలై 08 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ ప్రాంతంలో సామాజిక న్యాయం చేయాలని మానహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.ఎం.బాషా పేర్కన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రాయలసీమ సమస్యలపై ప్రజా ఉద్యమ కారుడు పసలూరి ఓబిలేసు అధ్యక్షతన చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఎం. బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 14న పసలూరి ఓబిలేసు ఆధ్వర్యంలో రాయలసీమ ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో స్థానికంగా ప్రజా సంఘాలు, మేధావుల సూచనలు, సలహాలు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. తర్వాత మిగతా రాయలసీమ జిల్లాలో కూడా ఇలాంటి సభలు ఏర్పాటు చేసి అందరి సూచన, సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రాయలసీమలో సామా జిక న్యాయం జరగాల్సిన ఆవశ్య కత చాలా వుందాన్నారు. తన సామజిక ఉద్యమ చరిత్రలోమొదటి సారి సామాజిక రాయలసీమ అంశం చర్చకు వచ్చిందన్నారు. ఇది ఎంతో శుభదాయం, ఆయా వర్గాలు ప్రజాక్షేత్రం రావాల్సిన అవసరం వుంది, ఈ నేరు సందర్భానుసారంగా ఆనంద పడుతున్నాన న్నారు. గతం ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ ప్రభుత్వరంగంలో మంజూ రు చేసిందని, ఆ కాలేజిలు నిర్మాణ దశలో వున్నాయని వాటిని ప్రైవేట్ రంగా లకు అప్పగించడం అన్యాయ మన్నారు. ప్రభుత్వం ఏదైనా విధానాల విషయంలో ఒకే రకంగా ఉండాల న్నారు. చివరికి మెడికల్ సీట్లు అడ్మిషన్లు కూడా అవసరం లేద కేంద్ర ప్రభుత్వాని ఉత్తరం రాయడం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు తను ఎన్నడూ చూడలేన్నారు. దేశంలో అన్ని ఐఐటి లోనూ రిజర్వేషన్లు వున్నాయని, తిరుపతి ఐఐటిలో రిజర్వేషన్ లేక పోవడం వెనక వున్న కుట్ర ఏమని ప్రశ్నించారు. అదే విధంగా అమరావతి రాజదానిలో జరిగే ఉద్యోగ నియామకాలలో రాయలసీమ అభ్యర్థులకు అన్యా యం జరిగే ప్రమాదం వుంద్నారు. అమరావతి రాజదాని పరిధిలో జరిగే ఉద్యోగ నియామకాలకు ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాం తంలో ఇప్పటి వరకు వ్యవసాయం, సాగునీ రు లాంటి అంశాలపై రాయల సీమ ఉద్యమాలు జరిగాయని, సామాజిక అంశాలు కూడా చర్చ చేయాలని, వాటి కోసం పోరాడాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్‌ను రాయలసీమకు తరలించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజిలను ప్రభుతమే కొనసాగించాలన్నారు. రాచేపల్లి లెదర్ పరిశ్రమను తక్షణం ప్రారంభించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి పరిశ్రమలలో స్థానికులకు 60 శాతం ప్రాధాన్య తనివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సహజన ఖనిజ వనరుల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వలసన నివారణ కోసం ఉపాధి హామీ పథకం ఏడాది పొడవునా కొనసాగించి, కనీస వేతనం ద్వారా రోజుకు రూ 500 కూలీ నిర్ణయించాలనిడిమాండ్ చేశారు. స్థానిక చెరువులు, నీటి కుంటలలో ఉపాధి హామీ పథకం ద్వార పూడిక తీసి, భూగర్భ జలాలను కాపాడలన్నారు. వీటి తో పాటు తుంగభద్ర కృష్ణా జ లాలలో మన వాటా కోసం పోరాడాలన్నారు. హెచ్ ఎల్ సి నీటి వినియో గం కోసం సమాంతర కాలువ అనివార్యమ న్నారు. హంద్రీ నీవా కాలువకు సిమెంట్ నిర్మాణాలు చేస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జిలాలు అడుగంటి పోతాయని, కాలువల కోసం భూములు త్యాగం చేసిన రైతుల అన్యాయం చేయవద్దని సూచించారు. కరువు నివారణలో భాగంగా 20 శాతం భూములను పచ్చ బయళ్లుగా ఏర్పాటు చేసి పశులు, గొర్రెలకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. వీటి నుంచి పాడి పరిశ్రమ, గొర్రెలు, మేక పంపకం ద్వార ఉపాధి మెరుగు పడి వలసలు తగ్గితాన్నారు. ఈ కార్యక్రమం లో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, వైసిపి ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు చామలూరి రాజగోపాల్, బిటిపి గోవింద్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన, రాయల సీమ ప్రజా సమితి సీనియర్ నాయకు శంకర కుళ్లాయప్ప , వైసిపి ట్రేడ్ యూనిన్ నాయకు రాజారత్నం, పికేఎం జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు విజయ్, చంద్రప్ప, ఐఎఫ్ టియు నగర అధ్యక్యకార్యదర్శులు ఎర్రిస్వామి, దావీద్, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నెరిమెట్ల ఎల్లన్న, మీనుగ రామాంజ నేయుల, రాయలసీమ ప్రజా వేదిక కడప ఇన్ ఛార్జ్ అప్పాయపల్లి గంగులయ్య, విద్యార్థి విభాగం ఎం.రామకృష్ణ, మారుతి, లాయర్ లబ్బే ముత్యా లప్ప, ఇంజనీర్ లక్ష్మీనారాయణ, కెఎన్ పిఎస్ ఓబుళయ్య, రైతుకూలీ సంఘం కిష్ట, శెట్టూరు హనుమప్ప, ఓబిలేసు, జిసి, వెంకటేసులు, మధు, మునేంద్ర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం బాషా

ఉద్యాన తోటల పెంపకంతో రైతులకు లాభాలు - ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం జూలై 8 ప్రభాతవార్త

ఉద్యానవన పంటలసాగుచేయడంతో రైతులకు లాభసాటిగా ఉంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో ఉద్యానవన తోటల పెంపకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ,4,30,000 లతో మహిళా రైతు నాగలక్ష్మి చేపట్టిన పండ్లతోటల పెంపకంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ వర్షాభావం నెలకొన్న పరిస్థితుల్లో రైతులు పంటలు లేక ఇబ్బందులు పడకుండా వ్యవసాయం భూముల్లో ఉద్యానవన పంటలు సాగుచేయడం లాభసాటిగా ఉంటుంద న్నారు. ఉద్యానవన పంటలకు బిందు సేద్యం ఎంతో ఉపయోగపడు తుంది. సబ్సిడితో కూడిన వ్యవసాయ పనిముట్లు ప్రస్తుతం కొత్త సాంకే తికంగా డ్రోన్‌లు కూడ ఇచ్చి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో రైతులకు అందిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ సుపరిపాల నకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా చెన్నంపల్లి గ్రామంలో ఇంటిం టికి వెళ్తూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ దాసరి సునీత, ఎంపీడిఓ సాల్మన్‌రాజ్, తహశీల్దార్ శ్రీధర్ మార్తి, ఎపివో సుజాత, ఎఫ్ఎ రామాంజి నేయులు, సర్పంచు మల్లికార్జు న,టిడిపి నాయకులు పసుపుల శ్రీరామి రెడ్డి, మల్లికార్జనరెడ్డి, వివిధశా ఖల అదికారులు తదితరలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

తెలుగు రాష్ట్రాల జలసారతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

- సంక్షేమాభివృద్ధి సారథి వైయస్సార్, వైయస్సార్‌కు ఘననివాళి

బుక్కరాయసముద్రం, జూలై 8 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల జలసారతి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంక్షేమాభివృద్ధి సారథి దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ ఆజశేఖర్‌రెడ్డి అని శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. ఆయన 76వ జయంతి సందర్భంగా మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ముసల ముక్కట్టవద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించి కేక్ కటచేశారు. అనంతరం సొసైటీ ఆవరణంలో ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసీపి మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగ డాక్టర్ శైలజ నాథ్ మాట్లడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రైతు బాంధవుడు పేదల పక్షపాతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీటి ప్రాజెక్టులను నిర్మించి రైతులకు సాగునీరు అం దించి జలసారతి అయ్యాడు,వాటితోపాటు రైతులకు ఉచిత విద్యుత్,పేదలకు ఆరోగ్యశ్రీ,108, 104,ఫీజురియంబర్స్ మెంట్,జల యజ్ఞం ప్రాజెక్టులు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన అడుగు జాడల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, వైస్సార్సీపీ మండల అధ్య క్షులు,మేజర్ పంచాయితీ సర్పంచు పార్వతి, జడ్పిటీసీ నీలం భాస్కర్, వైసీపీ నాయకులు కొత్తపల్లి నాగలింగారెడ్డి ,నంది నేని మల్లి, ముసలన్న ,కొర్రపాడు శ్రీకాంత్‌రెడ్డి,పూల నారాయణస్వామి, పురుషోత్తం, నాగిరెడ్డి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, బయపరె డ్డి,రంగా, దయ్యాల కుంటపల్లి శివారెడ్డి, శేషానందరెడ్డి, బుల్లెరాజా, నందినేని సత్య నారాయణ, మడకశిర చంద్రమోహన్ ,వడియంపేట అంజి, గాంధీనగర్ ఆది,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, సత్తి,అనం తసాగర్ కాలని సూరి,నారాయణ, నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

వైయస్వి గహానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న డాక్టర్ శైలజ నాథ్

కేక్‌కట్‌చేస్తున్న శైలజనాథ్

ఉపాధి హామీ అంటే కేవలం కూలి పనులకు వెళ్లడం మాత్రమే కాదు

-ఉపాధి హామీ కింద వచ్చే అన్నింటిని సద్వినియోగం చేసుకోండి - పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - గతంలో పార్టీలు చూసి రైతులకు కూడా పథకాలు ఇచ్చారు - ఇది రైతు ప్రభుత్వమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జులై 8 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం అంటే కేవలం కూలి పనులకు వెళ్లడం మాత్రమే కాదని.. అందులో చాలా రకాలు ఉన్నాయని.. వాటన్నింటినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో కోదూరు రాకేష్ అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో 280 చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో అధి కారులు స్థానిక టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం రైతులకు ఒక వరం లాంటిదన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం కింద ఏవైనా పనులు ఇవ్వాలంటే వారు టిడిపి వారా.. వైసిపి వారా అని చూసారని విమర్శలు చేశారు. కానీ ఈ ప్రభుత్వం పార్టీలు చూడ కుండా రైతులకు పథకాలు ఇస్తోందన్నారు. ప్రస్తుతం రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో 900 ఎకరాల్లో, అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో 850ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం మంజూరైందన్నారు. ఒక్కో మొక్క 64 రూపాయలు చొప్పున రవాణా ఖర్చులతో సహా ప్రభుత్వం భరిస్తుందన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ప్రస్తుతం మామిడి, చీని వంటి మొక్కలను ప్రభుత్వం అంది స్తోందని.. రైతులు ఈ మొక్కలు కాకుండా మరేవైనా ఎక్కువ ధరకు వెచ్చిం చైనా కొనుగోలు చేసి వాటిని నాటాలన్నారు. ఈ మొక్కలను సొంత బిడ్డల్లా పెంచితే.. అవి రేపు మిమ్మల్ని పోషిస్తాయని ఎమ్మెల్యే సునీత సూచి ంచారు. ఉపాధి హామీ పథకం కింద వచ్చే అన్నింటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నువ్వు మనిషివేనా

- మీ ఇంట్లో ఆడవాళ్లను ఇలాగే మాట్లాడుతావా - ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యల మీద పరిటాల సునీత ఆగ్రహం - మహిళా లోకం అతనికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు

రాప్తాడు, జులై 8 ప్రభాతవార్త

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందన్నారు. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడం మొదటి నుంచి వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. వారు అధికారంలో ఉండగా ఇలాంటి మహిళల్ని అవమాన పరిచారని.. ఇప్పుడు కూడా ఆ పద్ధతి పోలేద న్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి వారి ఇంట్లో ఆడవాళ్లను కూడా ఇలాగే మాట్లాడితే ఊరుకుంటారా అని నిలదీశారు. మహిళలు ఎన్నో అవరోధాలు, కష్టాలు, అవమానాలు ఎదుర్కొని రాజకీయాల్లో రాణిస్తుంటారని.. అలాంటి వారిని వీలైతే ప్రోత్సహించాలి కానీ.. ఇలా కించపరచడం సరైంది కాదన్నారు. ఒక మహిళా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడే హక్కు ఎవరిచ్చారో చెప్పాలన్నారు. ఇటీవల అమరావతిలో మహిళా లోకాన్ని కించపరిచేలా ప్రముఖ ఛానళ్లలో ప్రసరాలు చేశారని.. అవి మర్చిపోక ముం దే ఏకంగా మహిళా ఎమ్మెల్యేను ఇలా మాట్లాడు తున్నారంటే.. ఇదంతా ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి ఇచ్చిన అలుసు అన్నారు. దీనికి కచ్చితంగా మహిళా లోకం బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని.. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదని సునీత అన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీత

జన హృదయ నేతకు జ(ఘ)న నివాళి

ః నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డికి నీరాజనం ః సమన్వయ కర్త లేకపోయినా సమన్వయం వీడని నాయకులు

తిమ్మంపల్లిలోని తన స్వగృహంలోనే వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద రమేష్‌రెడ్డి, ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో నివాళి

యాడికిలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా నాయకులు, కార్యకర్తల సందడి

పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లిలో తమ ఊరి అల్లునికి ఘననివాళి

తాడిపత్రిలో జిలాన్, పేరం స్వర్ణలత ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ద్వితీయ శ్రేణి నాయకుల నివాళి

పెద్దవడుగూరులో గూడూరు ఆధ్వర్యంలో గుంపుగా వచ్చిన కార్యకర్తలు, నాయకులు

యాడికిలో కేకు కత్తిరించి సంబరాలు చేసుకున్న వైకాపా నాయకులు

తాడిపత్రి, జులై 8, ప్రభాతవార్తః పిలుపులోనూ..తలపులోనూ ఆత్మీయతను కురిపించే నాయకుడు, ప్రజాస్వామ్యంలో పాలకుడంటే ఎలా ఉండాలో చేసి చూపించిన నాయ కు డు. .ప్రతి పేద విద్యార్థి గుండె చప్పు డు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ వ్యాప్త జనం ఆయనకు నీరాజనం పలికారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందేలా చేసి వారి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న జన హృదయ నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తన కార్యకర్తలతో కలిసి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను జరుపుకోవాలనే తన చర్యలను పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధానికి పాల్పడటంతో ఆయన తన స్వగృహంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించాల్సి వచ్చింది. తమ సమన్వయ కర్త లేకపోయినా అంతా సమన్వయం పాటించి జన నేత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, ప్రతి నాయకుడు, కార్యకర్త పాలుపంచుకునేలా చేస్తామని మండల స్థాయి నాయకులు నిరూపించారు. తాడిపత్రిలో వైయస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, మైనారిటీ నాయకులు ఫయాజ్‌బాషా, జిలాన్, పేరం స్వర్ణలతల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి స్థానిక వైఎస్సార్ కూడలిలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించారు.

జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. యాడికిలోని పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్ర హం వద్దకు రాష్ట్ర వైసీపీ సం యుక్త కార్యదర్శి వెన్నపూస వెం కట్రామిరెడ్డి, మండల కన్వీనర్ సంజీవ రాయుడు, పార్టీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానం దరెడ్డి,జిల్లా దివ్యాంగుల సంఘం నాయకుడు ఉపేంద్రగౌడ్, శివకేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామసుబ్బయ్యల ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాయకులు, కార్య కర్తలు ర్యాలీగా తరలి వచ్చారు. ఎంతో మంది జీవితాలను మార్చిన ఆ దివంగత నేత ఇంకా బతికి ఉంటే మరిన్ని జీవితాల్లో వెలుగు నింపేవారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొ న్నారు. కేకును కత్తిరించి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకు న్నారు. మా ఊరి అల్లుడు అని పేర్కొంటూ చీమలవాగుపల్లిలో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పెద్దపప్పూరు మండల నాయకులు రామమూర్తిరెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నరసాపురం రామాంజి నేయులురెడ్డి, నిట్టూరు రామాంజినేయులు రెడ్డి తదితరులు ఘనంగా నివా ళులు అర్పించారు. మారుమూలన ఉన్న మా గ్రామానికి ఆయన వల్లనే ఓ ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పప్పూరు మండల నాయకులు వైఎస్సార్‌ను కొనియాడారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, ఎద్దుల శరభారెడ్డి, బ్రహ్మారెడ్డి తదితర నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి కేకులతో సంబరాలు జరుపుకున్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించి పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పలు పథకాలను వడుగూరు మండల నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన వైయస్సార్ జయంతి వేడుకల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం ఉప్పొంగి పెద్ద ఎత్తున పాల్గొనడం చూసి ఆ పార్టీ నియోజకవర్గ నాయకుల్లో సంతోషం వ్యక్తమైంది.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు

యల్లనూరు, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా యల్లనూరు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు మాజీ సర్పంచు స్వర్గీయ దొడ్లో శివయ్య భార్య దొడ్లో రాములమ్మ, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ అవ్వతాతలను పలుకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి సంబంధించి వారి తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేయడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, రామకృష్ణారెడ్డి, అనిల్, రమణారెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, దొడ్లో సుబ్బారాయుడు, శరత్‌కుమార్ నాయుడు, మోహన్‌నాయుడు, పాపనాయుడు, డిష్ రాము, రఘునాథరెడ్డి, రామచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవ్వతాతలను పలుకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

సంక్షేమ పథకాలు అందుకోని గడపలేదు..

- ఒక ఏడాదిలోనే అభివృద్ధితోపాటు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం - సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత - మారుమూల గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

రామగిరి, జులై 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఇదిఅని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల పేర్లు చదువుతూ మీ ఇంట్లో ఎన్ని పథకాలు వచ్చాయి అని ఆరా తీశారు. కొన్నిచోట్ల ఒకటి రెండు పథకాలు అందలేదని చెప్పగా వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్లు, తల్లికి వందనం పథకాలపై ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించింది. ఒకటవ తేదీ తమకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేరోజే తమకు తల్లికి వందనం కింద డబ్బు అందిందని కొందరు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసి చూపించా మన్నారు. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు అందాలన్నది ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. మరో రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథ కాలు కూడా అందిస్తామన్నా రు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాల న గురించి వివరించడమే కాకుం డా ప్రజల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు

అధికారం..అవినీతికి 'సహకార'ం..!

(మొదటి పేజీ తరువాయి) బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసుకోమని బాధితులకు సలహా ఇవ్వడం విశేషం. ః వెన్నపూస లక్ష్మిదేవి అనే మహిళా రైతుకు చెందిన రుణం, వడ్డీ కలిపి రూ.16,843లు, ఆమె భర్త వెన్నపూస నారాయణరెడ్డి రుణం, వడ్డీ కలిపి రూ. 15,555 లు జనవరి 2022లో చెల్లించగా సొసైటీకి చెందిన రసీదులు కూడా ఇచ్చారు. అయితే ఈసీలో ఇంకా రుణమున్నట్లు వస్తుండటంతో మార్టుగేజ్ రిలీజ్ చేయించమని వీరి కుటుంబ సభ్యులు సొసైటీ సిబ్బందిని అడుగగా మూడ